వాసులి
గతి రూపాయలు పై విలేకరితో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-08-2025, బుధవారం



# చేనేతకు వస్త్రాలపై జీఎస్టీని భరిస్తాం - సీఎం

**విజయవాడ, ఆగస్టు 6:**చేనేతకు వస్త్రాలపై జీఎస్టీని భరిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.చేనేత రంగానికి ఊతమిచ్చేలా, నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం చేనేత శాఖపై రాష్ట్ర సచివాలయంలో సీఎం సమీక్షి ంచారు.చేనేత కార్మికులను ఏ విధంగా ఆదుకోవాలనే అంశంపై చర్చించారు.వ్యవసాయం తర్వాత చేనేతే అత్యంత కీలకమైన రంగంగా ఉందని.. దీని మీద ఆధారపడిన వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా సిఎం అన్నారు. ఈ మేరకు ఇటీవల జమ్మలమడుగు పర్యటనలో ఓ చేనేత కుటుంబ సభ్యులతో మాట్లాడిన సమయంలో తన దృష్టికి వచ్చిన అంశాలను సమీక్షలో చంద్రబాబు ప్రస్తావించారు.మగ్గాలకు 200 యూనిట్లు.అలాగే పవర్ లూమ్స్ కు 500 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందివ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఈ సమీక్షలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. హ్యాండ్లూమ్ వస్త్రాలపై జీఎస్టీ విషయంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేలా ఈ సమీక్షలో సీఎం నిర్ణయం తీసుకున్నారు.దీని వల్ల చేనేత రంగం పుంజుకుంటుందని, తక్కువ ధరల్లో చేనేత వస్త్రాలపై అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు. దీని వల్ల చేనేత వస్త్రాలపై విక్రయాలు పెరిగి నేతన్నలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. చేనేత కార్మికుల కోసం రూ. 5 కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఈ నెల ఏడో తేదీన జాతీయ చేనేత దినోత్సవం నుంచి ఈ నిర్ణయాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో చేనేత శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏపీకి చెందిన చేనేత ఉత్పత్తులకు 10 జాతీయ అవార్డులు వచ్చాయి.. వన్ డిస్ట్రిక్.. వన్ ప్రొడక్ట్ విభాగంలోనూ మొదటిసారి అవార్డు దక్కించుకుంది. ఈ అవార్డులను సమీక్షకు ముందు సీఎం చంద్రబాబుకు అధికారులు చూపించారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రూ.700 కోట్లు




**హైదరాబాద్, ఆగస్టు6:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటోంది.ఇప్పటివరకు రూ.700కోట్లు విడుదల చేయగా.ఆగస్టు 4న ఒక్కరోజే రూ.130 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమచేశారు.గృహ నిర్మాణాన్ని ప్రోత్స హించేందుకు ప్రతి సోమవారం డబ్బులు బదిలీ చేస్తున్నారు.ఈ పథకం కోసం హడ్కో నుంచి రూ.500 కోట్ల లోన్ కూడా తీసుకున్నారు.ప్రస్తుతం లక్షన్నరకు పైగా ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.6 గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా.లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణాలు చేపట్టింది.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నరకు పైగా ఇండ్లు నిర్మాణదశలో ఉన్నాయి.ఈ మేరకు లబ్దిదారులకు తీపికబురుచెబుతూ అకౌంట్లలో డబ్బులు జమచేస్తోంది.ప్రభుత్వం ఇప్పటివరకు రూ.700 కోట్లు విడుదల చేసింది.ఇళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి, నిధులు ఆలస్యం కాకుండా ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాలకు నేరుగా డబ్బు బదలీ చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 3,08,702 ఇళ్లను మంజూరు చేయగా వాటిలో 1,77,932 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని >>2

# ఉత్తరకాశీలో భారీ వరదల హెచ్చరికలు


PTI

**డెహ్రాడూన్, ఆగస్టు6:**ఉత్తరకాశీ జిల్లాలో మేఘాల విస్ఫోటనం: సహాయక చర్యలు ముమ్మరం ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో క్లౌడ్‌బరస్ట్ కారణంగా ధరాలీ గ్రామం తీవ్రంగా దెబ్బతింది.ఖీర్ గంగ నదిఉప్పొంగడం వల్ల గ్రామంలోని 25కు పైగా హోటళ్ళు, ఇళ్లు కొట్టుకుపోయాయి.దాదాపు 100మంది గల్లంతయ్యారు.ఈవిపత్తులో ఆర్మీబేస్ క్యాంప్‌కూడా ధ్వంసమైంది.సహాయక చర్యలు,అవాంతరాలు విపత్తు సంభవించిన వెంటనేబృందాలురంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.అయితే,కొండచరియలు విరిగిపడటం,రోడ్లు మూసుకుపోవడంతో సహాయక బృందాలకు అడ్డంకులు ఎదురవుతున్నాయి.దీంతో చాలా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.గల్లంతైన వారికోసం గాలింపు చర్యలువేగవంతం చేసినట్టు అధికారులు తెలిపారు.ముఖ్యమంత్రి పరామర్శ,సహాయం ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ధరాలీ గ్రామాన్ని సందర్శించి,విపత్తుబాధితులనుపరామర్శించారు.ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని, సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్ హెచ్చరికలు వచ్చే 24 గంటల్లో ఉత్తరకాశీలో మళ్లీ భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. >>2

# దేవాదాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల అమ్మకాలు



**హైదరాబాద్, ఆగస్టు6:** దేవాదాయ శాఖలో జరుగుతున్న అవకతవకలు మరోసారి వెలుగులోకి వచ్చాయి.ముఖ్యంగా దేవాలయాలలోపల పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలుగుప్పుమన్నాయి.మంత్రి కొండాసురేఖ పర్యవేక్షణలో ఉన్నప్పటికీ ఈ అవకతవకలు ఆగకపోవడం భక్తులలో తీవ్రఆగ్రహానిక కారణమైంది. వివరాలప్రకారం,దేవాదాయ శాఖపరిధి లోని శానిటేషన్,ప్రసాదాలతయారీ,ప్రసాదవిక్రయ కౌంటర్లు, గోశాలల నిర్వహణ,క్యాలైన్ల పర్యవేక్షణ వంటి పలు ఉద్యోగాలకు నియామకాలు పేరుతో దళారులు భారీ మొత్తంలో లంచాలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. భక్తుల విరాళాలతో నడుస్తున్న దేవాలయాలు ఈరోజు దళారుల ఆదాయ మార్గంగామారిపోయాయి.భక్తి భావంతో ప్రసాదాల తయారీ కౌంటర్ పోస్టుకు రూ.2.25లక్షలు,ప్రసాదాలతయారీ ఉద్యోగానికి రూ.2 లక్షలు,శానిటేషన్ విభాగంలో పోస్టులకు రూ.1.80 లక్షల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.నిజానికి ఈఉద్యోగాలు భక్తి భావంతో సేవ చేయడానికి కావాల్సినవే అయినప్పటికీ, డబ్బులు చెల్లించిన వారికే అవకాశం దక్కుతున్నదనే పరిస్థితి నెలకొంది. దీనివల్ల పేద, అర్హతకలిగిన నిరుద్యోగులు >>2



# అబ్బే! నేనలా అనలేదు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు6:**ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అయ్యాక,ఆయనలో అనేక మార్పులుకనిపిస్తున్నాయి.వలసవాదుల పై తనఉక్కుపాదాన్నిమోపి,కఠినచర్యలు దిగారు.అధిక సుంకాలనువిధిస్తూ,అనేక దేశాలకు పక్కలో బల్లెంగామారారు.తాను చెప్పిందే వేదం,తనమాటే ఖచ్చితం, అనేలా ప్రవరిస్తున్నారు.భారత్,పాకిస్తాన్ల మధ్య యుద్ధాన్ని తానేఆపివేసాన నిపలుమార్లుచెప్పుకొచ్చారు.దీనికి భారత్‌కూడా గట్టి కౌంటరు ఇచ్చింది.అయినా తన బుద్ధిని మార్చుకోవడం లేదు. ఇప్పుడు రష్యానుంచి చమురు దిగుమతుల విషయంలో కూడా ట్రంప్ అదే పద్ధతిలో మాట్లాడుతున్నారు.నిన్నటి వరకు రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై ట్రంప్ మండిపడ్డారు.చమురు దిగుమతులనుఆపకపోతే 24గంటల్లో అదనపు టారీఫ్లు విధాస్తామంటూ బెదిరించారు.అయితే ఈరోజుదాని గురించి అడగ్గానేనలా చెప్పలేదే అంటూ మాటమార్చారు.టారీఫ్‌లు,శాతాలు గురించి నేనేమీ మాట్లాడలేదని ట్రంప్ బుకాయించారు.దీటుగా జవాబిచ్చిన భారత్ తానెప్పుడు పర్శంటేజ్ల గురించి మాట్లాడలేదని.టారీఫ్లపై ఇంకా కసరత్తులు చేస్తున్నామని చెప్పుకొచ్చారు ట్రంప్.త్వరలోనే వాటిపై >>2

# మొహాలీ ఆక్సిజన్ ప్లాంట్లో భారీ పేలుడు




మొహాలీ ఆక్సిజన్ ప్లాంట్లో భారీపేలుడు-అప్రమత్తమైన అధికారులు.మొహాలీ జిల్లాలో ఉన్న ఓ ప్రైవేట్ ఆక్సిజన్ తయారీ ప్లాంట్లో ఈరోజు ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది.పేలుడుధ్వని కిలోమీటర్ల దూరం వరకూ వినిపించింది.ప్లాంట్ చుట్టుపక్కల ఉన్న కార్మికులు తీవ్రభయాం దోళనకులోన య్యారు. పేలుడుతో ప్లాంట్‌కు తీవ్ర నష్టం పేలుడు కారణంగా ప్లాంట్‌లోని కొన్ని భాగాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.అగ్ని ప్రమాదం కూడాచోటుచేసుకున్నట్టు అధికారులు తెలిపారు.ఫైరింజన్లు వెంటనే రంగంలోకి దిగి మంటల్ని అదుపులోకి తెచ్చాయి.గాయపడిన వారు:ఈ ప్రమాదంలో పలు రకాల గాయాలతో కనీసం5 మంది కార్మికులు ఆసుపత్రిలో చేరారు.వారిలో >>2

# వివేకా హత్య విచారణ పూర్తి - సుప్రీంకోర్టుకు వెల్లడించిన సిబిఐ




**హైదరాబాద్, ఆగస్టు6:** వై ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతరనిందితుల బెయిల్ ను రద్దు చేసేందుకు సంబంధించి వివేకా తనయ సునీతతో పాటు సిబిఐ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.దివంగత సీఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్యపై సిబిఐ విచారణ ముగిసింది.గత నెల 21వ తేదీన సుప్రీం కోర్టు సిబిఐని మూడు అంశాలపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించడం తెలిసిందే.దీని తరువాతే కడప ఎంపి అవినాష్ రెడ్డి సహా ఇతర నిందితులా బెయిల్ రద్దు పిటిషన్లపై వి చారణ చేబడతామని పేర్కొనడం విదితమే. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశం. మేరకు దర్యాప్తుకు సంబంధించిన స్టేటస్ వివరాలను మంగళవారం నాడు సిబిఐ సుప్రీం కోర్టుకు తెలి పింది. వివేకా హత్య కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందో? లేదో? సుప్రీం ధర్మాసనం కోరింది. దీంతో పాటు ఎపి ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వై.ఎస్ వివేకా తనయ సునీత, ఆమె భర్త నర్రెడ్డిపై దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపైనా అభిప్రాయం చెప్పాలని సిబిఐని సుప్రీం కోర్టు కోరింది.ఇదే సమయంలో వివేకా హత్య కేసు ట్రయ ల్, తదుపరి విచారణ ఏకకాలంలో కొనసాగించే అవకాశం వుందా? అన్న విషయంపైనా సిబిఐ అభిప్రాయం చెప్పాలని సుప్రీం కోర్టు కోరింది.వివేకా హత్య కేసులో అన్ని కోణాల్లో విచారణ ముగిసిందని సిబిఐ తరపు న్యాయవాది తెలిపారు. జస్టిస్ ఎంఎం సుందరేషన్ నేతృత్వంలోని ధర్మా సనానికి ఈ మేరకు సిబిఐ స్టేటస్ వివరాలను అందజేసింది. మరోవైపు ఇదే కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డితో పాటు మరికొందరు నిందితులకు గతంలో తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా దీనిని సిబిఐతో పాటు వివేకా తనయ సునీత సుప్రీం కోర్టులో సవాల్ చేయగా దానిపైనా మంగళవారం నాడు సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. బెయిల్పై వున్న వారు సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీత తరపు న్యాయవాది సిద్దార్థలూద్రా సుప్రీం కోర్టుకు తెలిపారు. వివేకా హత్య కేసు దర్యాప్తు అధికారి రాంసింగ్తో పాటు సునీత దంపతులపై నమోదైన కేసులో ఎపి సర్కారు దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టు పరిగణలోకి తీసుకోవాలని కోరారు. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకే రాంసింగ్తో పాటు సునీత దంపతులపై అప్పట్లో కేసు నమోదయ్యిందని క్లోజర్ రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందని లూద్రా తెలిపారు. ఈ కేసులో అవినాష్ రెడ్డితో పాటు ఇతర నింధితుల బెయిల్ రద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని లూద్రా కోరగా దీనిపై తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# భర్త వేదింపులు తాళలేక సెల్ఫీ వీడియో తీసుకొని ఇల్లాలు ఆత్మహత్య



**కరీంనగర్, ఆగస్టు6:** జిల్లా శంకరపట్నం మండలం తాడికల్లో చోటుచేసుకున్న ఈఘటనస్థానికులను కుదిపేసింది.భార్యపై భర్త అనుమానం, నిరంతర వేధింపులు చివరికి ఒక ప్రాణాన్ని బలితీసుకున్నాయి.సెల్ఫీవీడియో లో చివరి మాటలు రికార్డ్ చేసి ఆత్మహత్యకు పాల్పడిన శ్రావ్య కథ అందరినీ కంటతడి పెట్టిస్తోంది.సిరిసిల్ల జిల్లా బోయినపల్లికి చెందిన తేజ్,తాడికల్లో గ్రామానికి చెందినశ్రావ్యతో 2020లో ప్రేమవివాహం చేసుకున్నారు.మొదట్లో సుఖసంతో షాలతో సాగిన దాంపత్య జీవితంకొంతకాలానికే క్షీణించింది.శ్రావ్య భర్త తేజ్ ఉపాధి కోసం రెండు సంవత్సరాల క్రితందుబాయ్ వెళ్లాడు. అక్కడి నుంచి తరచూ భార్యను ఫోన్‌లో అనుమానిస్తూ,ఎవరితోనైనా సంబంధం పెట్టుకున్నావా అంటూ ప్రశ్నల వర్షం కురిపించేవాడట. వేదింపులు తాళలేక ఇటీవల ఈ అనుమానాలు మరింత పెరిగి శ్రావ్యను మానసికంగా తీవ్రంగా వేధించాయి.తను,ఎలాంటి తప్పు చేయలేదని, ఎవరితో సంబంధం పెట్టుకోలేదని అనేకసార్లు చెప్పినా భర్త నమ్మకపోవడం ఆమెను మనస్తాపానికి గురిచేసింది.చివరికి ఈ బాధను భరించలేక,శ్రావ్య తన మొబైల్‌లో సెల్ఫీ వీడియో రికార్డ్ చేసింది. వీడియోలో ఆమె కన్నీటి పర్యంతమై మాట్లాడుతూ,తేజ్,నాకెవరితోనూ సంబంధం లేదు.నేను ఎవరితోనూ మాట్లాడలేదు.అందరి మీద ఒట్టు వేసి చెబుతున్నా నన్ను నమ్ము.కావాలంటే నా ఫోన్ చెక్ చెయ్, నిజం తెలుస్తుంది.బాబును మంచిగా చూసుకో,నువ్వు సంతోషంగా ఉండు.నీ టార్చర్ భరించలేకపోతున్నా" అంటూ కన్నీటి ధారలతో తన వేదనను వ్యక్తం చేసింది




# డాక్టర్ నమ్రత అక్రమాలు.. వెలుగులో సంచలన విషయాలు

**హైదరాబాద్, ఆగస్టు 6:** పెళ్లైన జంటలు తమ ప్రేమకు చిహ్నంగా పిల్లలు పుట్టాలని కోరుకుంటారు. అందుకోసం ఆనందంగా నిరీక్షిస్తారు.కొందరు పెళ్లైన వెంటనే సంతానం కావాలను కుంటారు.మరికొందరైతే రెండుమూడేళ్ల తర్వాత పిల్లలకోసం ప్లాన్ చేసుకుంటారు.ఏజంటైనా పిల్లలుకనాలనే కోరుకుంటారు. సంతానంతో అందమైన భవిష్యత్తుకు ప్రణాళికలు చేసుకుంటారు.కానీ కొందరికి శారీరక లోపం వల్ల సంతానయోగ్యాన్ని పొందలేరు.దంపతుల్లో ఎవరిలో లోపం ఉన్నాబిడ్డల్ని కనడం కష్టమే అవుతుంది. తద్వారావైద్యులను సంప్రదిస్తారు.సంతానం కోసం ఎంతడబ్బు అయినాఖర్చు పెట్టేందుకు వెనుకాడరు. సరిగ్గా ఇలాంటివారి బలహీనతలే కొన్ని సంతాన సాఫల్యకేంద్రాలకు ఆధారంగా ఉంటున్నాయి.సంతాన సాఫల్యం ముసుగులో డాక్టర్ నమ్రత అడ్డగోలు సంపాదనకు తెగించి,చివరికి పోలీసుల వరకు వెళ్లడంతో అసలు కథ బాహ్యప్రపంచానికి తెలిసింది.వెలుగులో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ఆక్రమాలు గత వారం అరెస్టయిన డాక్టర్ నమ్రత కస్టడీ నిన్నటితో ముగియడంతో కోర్టులో ప్రవేశపెట్టారు పోలీసులు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఆమెను చంచల్గూడ జైలుకు తరలించారు.డాక్టర్ నమ్రత, విశాఖ సృష్టి కేంద్రం మేనేజర్ కళ్యాణి, ఏజెంట్గా వ్యవహరించిన మరో నిందితురాలు సంతోష ముగ్గురినీ నార్త్ జోన్ కార్యాలయంలో ఒకేచోట ఉంచి ప్రశ్నించారు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించేసరికి అసలు నిజాలు చెప్పారు నమ్రత.80 వరకు ఫేక్ సరోగసీ కేసులు దాదాపు 80 ఫేక్ సరోగసీ కేసులు >>2

# ఏపీ కేబినెట్ సమావేశం..కీలక అంశాలపై చర్చ



**విజయవాడ, ఆగస్టు 5:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్రకేబినెట్ సమావేశం సచివాలయంలోజరిగింది.రాష్ట్రాభివృద్ధికి దోహదపడే పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చ జరిపింది. మహిళల ఉచిత ప్రయాణం,పర్యాటక అభివృద్ధి, కొత్త నిబంధనలు,విద్యుత్ సబ్సిడీలపై ప్రధానంగా దృష్టి సారించారు.స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కేబినెట్ భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం స్త్రీ శక్తి పథకం.ఈ పథకం కింద ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు సమాచారం. ఇది రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చనుంది.టెక్ హబ్, ల్యాండ్ పాలసీలపై చర్చ ఏపీ లిఫ్ట్" పేరుతో ప్రణాళికలో ఉన్న ల్యాండ్ ఇనిషియేటివ్స్ అండ్ టెక్ హబ్ పాలసీపై కూడా మంత్రివర్గం కీలక చర్చ జరిపినట్లు తెలిసింది. భవిష్యత్ వృద్ధికి అవసరమైన భూముల వినియోగం, టెక్నాలజీ మద్దతు వంటి అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.పర్యాటక హోటళ్ల నిర్వహణకు నిర్ణయాలు పర్యాటక శాఖ పరిధిలోని 22 హోటళ్లు, రిసార్టులు, క్లస్టర్ల నిర్వహణకు ఏజెన్సీ ఎంపిక బాధ్యతను సంబంధిత శాఖ ఎండీకి అప్పగించే విషయాన్ని కూడా ఈ సమావేశంలో చర్చించారు. పర్యాటక వనరుల వినియోగంలో పారదర్శకత, వేగవంతమైన పాలనకు ఇది దోహదపడనుంది. నూతన బార్ లైసెన్స్ పాలసీపై ఉపసంఘం నివేదికకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అలాగే, లిక్కర్ దుకాణాల్లో పర్మిట్ రూముల ఏర్పాటు, పబ్లిక్ గైడ్‌లైన్స్ ప్రకారం నూతన నియమాలను రూపొందించే దిశగా చర్చ జరిగింది.సెలూన్లకు ఉచిత విద్యుత్-మీడియా అక్రిడిటేషన్ మార్గదర్శకాలు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారులకు ఊతంగా సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రతిపాదనపై మంత్రివర్గం చర్చించింది.అలాగే, జర్నలిస్టుల కోసం మీడియా అక్రిడిటేషన్‌కు సంబంధించిన కొత్త నిబంధనలు రూపొందించాలన్న అంశంపైచర్చించి ఆమోదం తెలపనున్నట్లు అధికార వర్గాల సమాచారం.

# వేతనాల పెంపు కోసం కొనసాగిస్తున్న సినీ కార్మికులు బంద్

.కార్మికులు 30 శాతం వేతనాలను పెంచాలని డిమాండ్

.కార్మికులకు రోజువారీ సగటు రూ.2000 చెల్లిస్తున్నాము



**టాలీవుడ్, ఆగస్టు 6:**టాలీవుడ్ పరిశ్రమలో కార్మికుల వేతనాల పెంపుపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.సినీ షూటింగ్ సెట్లలో పనిచేసే కార్మికులు 30 శాతం వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు కూడా బంద్‌ను కొనసాగిస్తున్నారు.ఈ నిరసన కారణంగా పలు చిత్రాల షూటింగ్‌లు నిలిచిపోయి నిర్మాతలకు భారీగా నష్టం జరుగుతోంది.కార్మికుల పెడరేషన్ సంఘం ఈ రోజు మెగాస్టార్ చిరంజీవిని కలసి తమ సమస్యలను వివరించనుంది.పరిశ్రమలో ఉన్న సమస్యలపై త్వరిత పరిష్కారం దొరకాలని సినీ వర్గాలు కోరుకుంటున్నాయి.సినీ కార్మికులు తమ డిమాండ్లను ప్రభుత్వం స్థాయిలో >>2

## దేవాదాయ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల అమ్మకాలు

>> ఈ ఉద్యోగాలకు దూరమవుతున్నారు.దీనితో పాటు ప్రసాదాల తయారీ విభాగంలో శానిటేషన్ విభాగానికి చెందిన సిబ్బందిని నియమిస్తున్నారనే మరో పెద్ద ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంటే పనికి తగిన అర్హతలు లేని వ్యక్తులను కేవలం డబ్బు ఇచ్చిన కారణంగా ప్రసాదాల తయారీలోకి మార్చేస్తున్నారని దేవాలయ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని వలన భక్తుల ఆరోగ్య భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## అబ్బే! నేనలా అనలేదు: ట్రంప్

>> నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బుధవారం రష్యాతో సమావేశం ఉందని..దాని తరువాత నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.మరోవైపు అమెరికా అధ్యక్షుడు టారీఫ్ బెదిరింపులకు భారత్ దీటుగా జవాబిచ్చింది. అమెరికా రష్యాతో చేస్తున్న వ్యాపారాల గురించి,మాట్లాడాలంటూ ప్రశ్నించింది.ఆ దేశం నుంచి యురేనియం, ఎరువుల దిగుమతి సంగతేటో తేల్చాలని భారత్ అడిగింది. దీనిపై కూడా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రష్యాతో వ్యాపారం గురించి అసలు తనకేమీ తెలియదని చెప్పుకొచ్చారు.

## మొహాలీ ఆక్సిజన్ ప్లాంట్లో భారీ పేలుడు

>> ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.పేలుడు కారణం తెలియాల్సి ఉంది:ఇప్పటికే ఫోరెన్సిక్ బృందం సంఘటన స్థలాన్ని పరిశీలిస్తోంది. గ్యాస్ లీకేజీ, సాంకేతిక లోపం,లేదా మానవ తప్పిదం అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది.ప్రమాదంపై అధికారుల స్పందన:స్థానిక కలెక్టర్,ఎస్పీ తదితరులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు.ప్రజలకు హెచ్చరిక:ప్లాంట్ పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.అవసరమైతే వారి తరలింపును కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.ఇది తాజా సమాచారం. మరింత అప్డేటెడ్ వార్తలు అందించాల్సి ఉంటే చెప్పండి.

## వేతనాల పెంపు కోసం కొనసాగిస్తున్న సినీ కార్మికులు బంద్

>> కాకుండా,పరిశ్రమలో ఉన్న పెద్దల ద్వారా పరిష్కరించుకోవాలని నిర్ణయించారు.అందులో భాగంగా పరిశ్రమలో గౌరవనీయ స్థానంలో ఉన్న చిరంజీవిని కలవాలని నిర్ణయించారు.ప్రస్తుతం కార్మికులకు పరిశ్రమ సమస్యలు పరిష్కరించడంలో ఆయన పలు మార్లు మధ్యవర్తిత్వం చేసిన సంగతి తెలిసిందే. అందుకే కార్మికులు తమ సమస్యలపై న్యాయమైన పరిష్కారం రావడానికి ఆయన సహకరిస్తారని నమ్ముతున్నారు.మరోవైపు సినీ నిర్మాతలు ఇప్పటికే చిరంజీవిని కలసి తమ వాదనలు వివరించారు. ప్రస్తుతం కార్మికులకు రోజువారీ సగటు రూ.2000 చెల్లిస్తున్నామని,ఇది ఇతర పరిశ్రమలతో పోలిస్తే చాలా ఎక్కువ అని వారు తెలిపారు. అదనంగా వేతనాలను 30 శాతం పెంచడం అసాధ్యమని స్పష్టం చేశారు.70 శాతం కార్మికులకు ఇప్పటికే అధిక వేతనాలు ఇస్తున్నామని,కానీ టైం పాస్ చేసే కొంతమంది కార్మికులు మాత్రమే బంద్ కోసం ఒత్తిడి పెంచుతున్నారని నిర్మాతలు మండిపడ్డారు. నిజంగా పని చేసే కార్మికులకు ఇలాంటి బంద్ అవసరం లేదని వారు పేర్కొన్నారు.

## డాక్టర్ నమ్రత అక్రమాలు.. వెలుగులో సంచలన విషయాలు

>> చేసినట్టు అంగీకరించారు.ఒక్కొక్కరికి దగ్గర 20 నుంచి 30 లక్షలు దండుకున్నట్లు ఒప్పుకున్నారు డాక్టర్ నమ్రత. ఈ దందాలో తమకు సహకరించిన అనస్థీషియా డాక్టర్ సదానందమ్కు భారీ నజరానా ఇచ్చినట్టు, సబ్ ఏజెంట్లకు కమీషన్ ఇచ్చినట్టు కూడా కస్టడీలో అంగీకరించారమె. ఆసోమ్, బీహార్, ముంబై, రాజస్థాన్ నుంచి పసికందుల్ని కొనుగోలు చేసి చైల్డ్ ట్రాఫికింగ్కు పాల్పడ్డారట. విశాఖలో నమోదైన కేసులో హైదరాబాద్లో ఏంటి ఈ హడావిడి అంటూ డాక్టర్ నమ్రత వాదనలు చేయడం విడ్డూరం.ఇతరులకు పుట్టిన పిల్లల్ని సరోగసి పేరుతో అమ్మకాలు సంతానలేమితో బాధపడుతూ ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని మాయమాటలతో సరోగసీకి ఒప్పించి లక్షల్లో డబ్బు దండుకోవడం సృష్టి మేజిక్ మొదటి మెట్టు. గ్రామీణ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు పెట్టి, ఏజెంట్ల సహకారంతో పేద మహిళల్ని ఉచ్చులోకి దింపడం సెకండ్ స్టెప్. విశాఖ, విజయవాడకు తరలించి వారికి పుట్టిన సరోగసీ పేరటుతో వేరే దంపతులకు కట్టబెట్టడం మూడో మెట్టు. మీరిచ్చిన బిడ్డ తమ బిడ్డ కాదని ఎవరైనా ఎదురు తిరిగితే బెదిరించి భయపెట్టడం చిన్నారులను కళ్యాణి బాధ్యతగా తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు 12మందిని ఆరెస్టు చేసి, 6 ఎఫ్ఎస్ఐఆర్ కేసులు నమోదు చేశారు పోలీసులు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్దిదారులకు రూ.700 కోట్లు

>> అధికారులు తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు లబ్దిదారులకు రూ.5 లక్షలు సాయాన్ని మెత్తం నాలుగు దశల్లో అందజేయ నున్నారు.ఈ నెల 4నఒక్కరోజే రూ.130 కోట్లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదలీ చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ పథకం ప్రారంభించే సమయంలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధుల కొరత రాకుండా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ హామీకి అనుగుణంగా.నిధుల విడుదలలో ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ విధానాన్ని అనుసరిస్తోంది. లబ్దిదారులకు సకాలంలో నిధులు విడుదల చేసేందుకు గృహ నిర్మాణ పథకం కోసం హడ్ కో నుంచి రూ.500 కోట్ల లోన్ కూడా సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్లు, రాజీవ్ స్వగృహ ఫ్లాట్లకు వేలం నిర్వహించడం ద్వారా వచ్చిన ఆదాయాన్ని కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకానికే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగవంతంగా ముందుకు సాగుతుందని.నిధుల కొరత లేకుండా లబ్దిదారులకు సకాలంలో సాయం అందు తుందని అధికారులు స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన సమీక్షా సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ అన్ని జిల్లాల అధికారులతో ఇళ్ల నిర్మాణం పురోగతి,సమస్యల గురించి చర్చించిన సంగతి తెలిసిందే.

## ఉత్తరకాశీలో భారీ వరదల హెచ్చరికలు

>> ఈ భారీ సహాయక చర్యల్లో 14 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి. అయితే వరదల తీవ్రత వల్ల ట్రెక్కింగ్ మార్గాలు పూర్తిగా ధ్వంసం కావడం సహాయక చర్యలకు ప్రధాన అడ్డంకిగా మారింది. అయినా సిబ్బంది నిరంతరం యత్నిస్తూ ప్రజల ప్రాణాలను రక్షించేందుకు శ్రమిస్తున్నారు. హరిద్వార్లో గంగా ఉప్పొంగుతోంది.. హెచ్చరికలు జారీ ఇదిలా ఉండగా, ఉత్తరాఖండ్లోని హరిద్వార్ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల గంగానది ఉప్పొంగిప్రవహిస్తోంది. వాతావరణ శాఖ ఈ విషయంపై హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు ఘాట్లకు దూరంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని స్థానిక అధికారులు కోరుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పరిస్థితిని గుర్తించిన (ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్) బృందాలు వెంటనే స్పందించాయి.సాధారణ మార్గాలు నశించడంతో, తాత్కాలికంగా జిప్లైన్ ఏర్పాటు చేసి ఒక్కొక్కరిని నదిని దాటిస్తూ రక్షించారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. భక్తులందరూ సురక్షితంగా బయటపడినట్టు అధికారులు తెలిపారు.రుద్రప్రయాగ్, చమోలి, బాగేశ్వర్, పిథోరగఢ్, హరిద్వార్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఉత్తరకాశీ జిల్లా విపత్తు నియంత్రణ గదికి ఈ నంబర్లకు కాల్ చేయవచ్చు: 01374222126, 01374222722, 9456556431.

## సెప్టెంబర్ 12నుండి తిరుపతిలో స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు



**తిరుపతి,ఆగస్టు 6**: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తిరుపతిలో సెప్టెంబర్ 12 నుండి 14వ తేదీవరకు మూడు రోజుల పాటు శ్రీకృష్ణదేవ రాయ స్వర్ణోత్సవ నృత్యకళోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు.శాస్త్రీయ నృత్య జానపద పోటీలు ఉంటాయన్నారు. బృదంనృత్యాలలో తమ ప్రతిభచూపిన కళాకారులకు మొదటి బహుమతిగా 10వేల రూపాయలు, రెండో బహుమతిగా 6వేలు రూపాయలు,తృతీయ బహుమతిగా 3వేల రూపాయలు,సోలో నృత్యోత్సవాల్లో విజేతలకు మొదటి బహుమతి 4 వేలు, రెండోబహుమతి 3వేలు.మూడో బహుమతి 2వేల రూపాయలు,జాపికలు అందజేస్తామన్నారు. ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు మెమోంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామన్నారు. తిరుపతి, చిత్తూరు, కడపజిల్లాల కళారారులు 12వతేదీ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు.మరిన్ని వివరాలకు రంగస్థలి కార్యదర్శి కెఎన్ రాజ,9347046608 నంబరు సంప్రదించాలని, ఆగస్ట్ 20 వతేదీ లోపు దరఖాస్తులు పంపాలని కోరారు.

# హర్ ఘర్ తిరంగా - తిరంగా యాత్ర




**హైదరాబాద్,ఆగస్టు 6:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న హర్ఘర్ తిరంగా,తిరంగాయాత్ర,దేశభక్తి కార్యక్ర మాలనేపథ్యంలో మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి వర్క్షాప్నిర్వహించా రు.ఈ సమావేశంలో కేంద్రపార్టీ తరఫున ముఖ్య అతిథిగా మాజీమధ్యప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షుడు,ఎంపి వి.డి.శర్మ పాల్గొని దిశా నిర్దేశంచేశారు.విభజనగా యాల స్మృతిదినం,హార్ ఘర్ తిరంగా, తిరంగా యాత్రల పై కార్యాచరణ పైచర్చించారు.తిరంగా యాత్రప్రముఖ డాక్టర్ జి.మనో హార్రెడ్డి, బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి, అధికార ప్రతినిధి రాణీరుద్రమ తదితరులు పాల్గొని పలుజంశాలపై చర్చించారు.ప్రతి పౌరుడికీ గర్వకారణం అనిఅన్నారు.స్వాతంత్ర్య దినోత్సవా న్ని పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు దేశప్రజ లతో కలిసితిరంగా యాత్రలు,దేశభక్తి కార్యక్రమా లు నిర్వహిస్తూ దేశసమైక్యత,సమగ్రత కోసం ప్రతిఖు చేయాలని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృఢనాయకత్వం, సాయుధ దళాల ధైర్యసాహ సం,ప్రజలఉమ్మడి ఆకాంక్షల ఫలితంగాఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించడం ఆత్మనిర్భర్ భారత్కు ఇదినిదర్శనం,ప్రతిపౌరుడికీ గర్వకారణం అని అన్నారు. పార్లమెంటులో ప్రధానిమోడీ పేర్కొన్నట్లుగా ఇదిభారత విజయో త్సవానికి,ఆత్మగౌరవానికి సంబంధించిన సెషన్, ఉగ్రవాదుల కేంద్రాన్ని నేలమట్టం చేసినందుకు.. సిందూర్శ పథం నెరవేరినందుకు జరిగే వేడుక లన్నారు.ఆగస్టు 68న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్య శాలల్లో మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మహిళా మోర్చా, యువ మోర్చా ప్రతినిధులు పాల్గొం చారు. ఆగస్టు 7 8న మండల స్థాయి కార్యశాలల్లో భాగంగా శక్తికేంద్ర ఇన్చార్జ్, బూత్ అధ్యక్షులు పాల్గొంటారు.స్మారక చిహ్నాల ఆగస్టు 912 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామం నుంచి నగర స్థాయిలో బిజెపి ఆధ్వర్యంలో,ఘనంగా తిరంగా యాత్రలు దేశభక్తి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యం తోడుగా తీర్థయాత్రలా త్రివర్ణ పతాకాలతోఊరేగింపులు.జరగనున్నాయి. 12-14 తేదిల్లో స్వాతంత్ర్య పోరాటస్మారకచిహ్నా లవద్ద,స్వాతంత్ర్యోద్యమంలోప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు,యుద్ధ స్మారక చిహ్నాల చుట్టూ స్వచ్ఛ తా కార్యక్రమాలు జరగనున్నాయి.అమర జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసిని వాళులుఅర్పి ంచడంతో పాటు మాజీ సైనికులు,అమరవీరుల కుటుంబాలను సన్మానించడం,మాజీ సైనికుల ఇళ్లను సందర్శించి సన్మానించడం వంటి కార్యక్రమాలు చేపడతారు.1315 తేదీల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసే కార్యక్రమంనిర్వహించడంజరుగుతుంది.సమన చేస్తాను ఆగస్టు 14,2025 వ తేదీన విభజన గాయాల స్మృతిదినం సందర్భంగా అన్ని జిల్లాల్లో బ్యానర్లు, ప్లకార్డులతో మౌన ప్రదర్శనలు, హాల్ మీటింగ్లు, ఎగ్జిబిషన్లు, విభజనతో ప్రభావితులైన వారినిసన్మానించే కార్యక్రమాలు చేపట్టడంజరుగు తోంది.జాతీయ ప్రధాన కార్యదర్శి సునిల్ బన్సల్ జాతీయ ఉపాధ్యక్షురాలు లతా ఉపేండి, జాతీలు కార్యదర్శులుడా.నరేందర్రైనా,రితురాజ్సికామా ఖ్యప్రసాద్తాసా.మాజీరాష్ట్రఅధ్యక్షుకె.సురేంద్రన్, వి.డి.శర్మ,సదానంద్ షెట్ తానావా జాతీయ స్థాయిలో కార్యక్రమాలను సమన్వయం చేస్తాను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గంగిడి మనోహర్ కన్వీనర్,ఎమ్మెల్యే పాల్వాయి హరీష్బాబు,ఎమ్మె మల్క కొమరయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి రారుద్రమ,బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్లమ హేంది సభ్యులుగా నియమితులైన రాష్ట్ర కమిటీ రాష్ట్రస్థాయి కార్యక్రమాలను సమన్వయం చేస్తారు.

## ట్రంప్ తో కాదు భారత ప్రధాని మోదీతోనే మాట్లాడతా: బ్రెజిల్ అధ్యక్షుడు



టంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా అయ్యాక, వలసవాదులపై తన ఉక్కుపాదాన్ని మోపి, కఠిన చర్యలు దిగారు. అక్రమంగా ఉంటున్న వలసదారులను ప్రత్యేక విమానాల్లో ఆయాదేశాలకు తరలించిన సంగతి తెలిసిందే. ఇక అధిక సుంకాలను విధిస్తూ, అనేకదేశాలకు పక్కలో బల్లెంగా మారారు. తాను చెప్పిందే వేదం, తన మాటే ఖచ్చితం అనేలా ప్రవరిస్తున్నారు. ఇతర దేశాలతో కయ్యానికికాలు దువ్వుతూ పలు విమర్శలకు గురవుతున్నారు.ట్రంప్ కు బ్రెజిల్ అధ్యక్షుడి స్ట్రాంగ్ వార్నింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రెజిల్ పై సుంకాలు విధిస్తానని హెచ్చరించిన విషయం తెలిసిందే. సమస్యల పరిష్కారం కోసంఎప్పుడైనా మీరు నాకు ఫోన్ చేయొచ్చంటూ ఆ దేశ అధ్యక్షుడికి ఆఫర్ కూడా ఇచ్చారు. దీనిపై బ్రెజిల్ అధ్యక్షుడు లులా డ సిల్వా ట్రంప్ కు గట్టి జవాబుచ్చారు. ట్రంప్ తనతో మాట్లాడటానికి ఇష్టపడటం లేదని, అందుకే నేను ఆయనకు ఫోన్ చేయనని లులా స్పష్టం చేసారు.ఆయన స్థానంలో తాను బ్రిక్స్ భాగస్వాములైన భారతదేశ ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్పింగ్లకు ఫోన్ చేసి,వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకుంటానని తేల్చి చెప్పారు.ఆఫర్ ను ఆతిరస్కరించిన లులా 50శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ చేసిన హెచ్చరికతో ఈ వివాదం మొదలైంది. ట్రంప్ ఈ సమస్యపై లులాతో మాట్లాడటానికి ఆసక్తి చూపినప్పటికీ లులా మాత్రం ఆయన ఆఫర్ను తిరస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ట్రంప్ కు ఫోన్ చేయనని అన్నారు. ఎందుకంటే ఆయన తనతో మాట్లాడటానికి ఇష్టపడటం లేదని వివరించారు. అందువల్లే తాను చైనా అధ్యక్షుడుజిన్పింగ్ కు, భారత ప్రధాని మోదీకి ఫోన్ చేసి విదేశీ వాణిజ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. రష్యాఅధ్యక్షుడు పుతిన్ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణించలేరు కాబట్టి ఆయనకు ఫోన్ చేయలేనని లులా పేర్కొన్నారు.



## బెట్టింగ్ యాప్ కేసు లో ఈడీ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ

**టాలీవుడ్,ఆగస్టు 6**: యువ స్టార్ హీరో విజయ్ దేవరకొండ మరోసారి వార్తల్లో నిలిచారు.బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కేంద్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు వేగవంతం చేస్తున్న నేపథ్యంలో ఈరోజు విజయ్ దేవరకొండను విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది.ఈ మేరకు ఆయన హైదరాబాద్లోని ఈడీ కార్యాలయానికి ఉదయం హాజరయ్యారు.వివరాల ప్రకారం,కొన్ని ఆన్లైన్ బెట్టింగ్ యాప్లు దేశంలో చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.ఈ యాప్లకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాల్లో కొందరు టాలీవుడ్ నటులు,సెలబ్రిటీలు పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఆ యాప్లకు ప్రమోషనల్ వీడియోలు, సోషల్ మీడియా ప్రచారాలు చేసినట్లు సమాచారం. ఇందులో విజయ్ దేవరకొండతో పాటు ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్, మరికొందరు సినీ ప్రముఖుల పేర్లు కూడా వెలువడ్డాయి.ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపణలు గత నెల 30న ప్రకాశ్ రాజ్ ఈడీ విచారణకు హాజరై దాదాపు ఆరు గంటలపాటు తన వాంగ్మూలాన్ని ఇచ్చారు. ఆ తర్వాత కేసులో కొత్త ఆధారాలు వెలుగులోకి రావడంతో ఈడీ మరోసారి దర్యాప్తు వేగవంతం చేసింది. ఈ క్రమంలో విజయ్ దేవరకొండకు సమన్లు జారీ చేసింది.ఈరోజు ఆయన విచారణకు హాజరై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వివరించినట్లు సమాచారం.సినీ పరిశ్రమలోని పలువురు ప్రముఖులు చట్టవిరుద్ధ బెట్టింగ్ యాప్లను ప్రోత్సహించడం ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ యాప్లు ప్రధానంగా క్రీడా పోటీలపై ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించి కోట్లాది రూపాయల లావాదేవీలు చేసినట్లు సమాచారం.ఈ లావాదేవీల్లో విదేశీ కరెన్సీ మార్పిడి, మనీ లాండరింగ్ అంశాలు ఉన్నాయనే అనుమానంతో ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## 150 నిరుపేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు ఇచ్చిన నారా లోకేశ్



**విజయవాడ,ఆగస్టు 6:**చాలా సంవత్సరాలుగా తమకో సొంత ఇల్లు కోసం ఎదురు చూస్తున్న కర్నూలు గూడెంకొట్టాల ప్రాంత వాసుల కల చివరకు నెరవేరింది.నాలుగు దశాబ్దాల కష్టాలు ముగిసిపోయిన ఈ సంఘటన,అక్కడి పేదల జీవనంలో కొత్త ఆశను నింపింది.150 నిరుపేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందడంతో సొంత ఇల్లు కల నెరవేరింది. గత 40 ఏళ్లుగా పూరిగుడిసెల్లో జీవనం సాగిస్తూ శాశ్వత నివాస హక్కు కోసం ఎదురుచూస్తున్న ఈ కుటుంబాలకు ఎట్టకేలకు పట్టాలు లభించాయి.యువగళం హామీకి న్యాయంనారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర సందర్భంగా కర్నూలు వచ్చిన సమయంలో, స్థానిక వాసులు తమ గోడును ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అప్పటి టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జి టీజీ భరత్ ఆధ్వర్యంలో గూడెంకొట్టాల ప్రజలు లోకేశ్ ను కలిసి తమ సమస్యలను వివరించారు.ప్రభుత్వ స్థలాన్ని పేదలకు కేటాయింపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఆ ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చర్యలు చేపట్టారు. 2025 జనవరిలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.30 ద్వారా,విలువైన ప్రభుత్వ భూమిని ఈ నిరుపేద కుటుంబాలకు కేటాయించారు.దశాబ్దాలుగా ప్రభుత్వ పట్టా కోసం ప్రయత్నిస్తున్న వారికి ఇది స్వర్గతుల్యంగా మారింది.లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ-ఆనందంతో ప్రజలు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ స్వయంగా లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను అందించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ కల నెరవేరిందంటూ లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. పాదయాత్రలో ఇచ్చిన హామీని నేరవేర్చడం ద్వారా ప్రభుత్వం పేదల పక్షాన నిలిచిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు

## ఖైదీ 2 పై బిగ్ అప్డేట్ ఇచ్చిన లోకేష్ కనగరాజ్

2019లో విడుదలై బ్లాక్బస్టర్గా నిలిచిన ఖైదీ సినిమాలో హీరో పాత్ర పేరు ఢిల్లీ.ఈ పాత్రను కార్తీ అద్భుతంగా పోషించారు. తన అసమాన్య నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమా భారీ కలెక్షన్లు రాబట్టడంతో పాటు దర్శకుడు లోకేష్ కనగరాజ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోయింది.కూలీ సినిమా విశేషాలు ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో సూపర్స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. సన్ పిక్చర్స్ బ్యానర్పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మధ్య విడుదలైన కూలీ ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఈ సినిమాలో రజనీకాంత్తో పాటు టాలీవుడ్ హీరో నాగార్జున, సత్యరాజ్, ఉపేంద్రన్, శ్రుతి హాసన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఖైదీ 2లో కమల్ హాసన్ లోకేష్ కనగరాజ్ రూపొందించిన ఖైదీ సినిమా లిదిగే (లోకేష్ సినిమాటిక్ యూనివర్స్) లో మొదటి సినిమా కావడం విశేషం. ఈ సినిమా సాధించిన విజయం తర్వాత లోకేష్ ఇప్పుడు దీనికి సీక్వెల్ ఖైదీ 2 ను తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో కమల్ హాసన్ కీలక పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది. లిదిగేలో భాగంగా కమల్




ఈ సినిమాలో కనిపిస్తారని కోలీవుడ్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కూలీ సినిమా షూటింగ్ పూర్తయిన తర్వాత ఖైదీ 2 షూటింగ్ ప్రారంభం కానుంది.లోకేష్ నిర్మిస్తున్న ఇతర సినిమాలు లోకేష్ కనగరాజ్ ఖైదీ 2 తో పాటు బెంజ్ అనే మరో సినిమాను కూడా నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు భాగ్యరాజ్ కన్నన్ దర్శకత్వం వహిస్తుండగా, నటుడు రాఘవ లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాను కూడా లిదిగే లో భాగంగా తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో లోకేష్ మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రీన్ప్లే సిద్ధంగా ఉందని, త్వరలోనే సినిమాను ప్రారంభిస్తామని చెప్పాడు.

## టీమ్ ఇండియా విజయంపై స్పందించిన సత్య నాదెళ్ల



**టాలీవుడ్,ఆగస్టు5:**ప్రపంచ టెక్ రంగాన్ని నేతృత్వం వహిస్తున్న మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల టెస్ట్ క్రికెట్ పట్ల తన ప్రేమను మరోసారి బయటపెట్టారు. భారత్ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన ఉత్తేజకర టెస్ట్ సిరీస్పై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.ఇది కేవలం ఆట కాదు.ఇది అతీతంగా నిలిచే టెస్ట్ క్రికెట్" భారత్ ఇంగ్లండ్ మధ్య 5 టెస్ట్ల సిరీస్ను ఉద్దేశించి సత్య నాదెళ్ల ట్వీట్ చేశారు:25 రోజులు 5 యుద్ధాలు స్కోర్లు 22 సమం.ఇది కేవలం ఒక ఆట కాదు, ఇది కాలానికి అతీతంగా నిలిచే టెస్ట్ క్రికెట్ గొప్పతనం.రెండు జట్లూ ప్రదర్శించిన పోరాట పటిమను మెచ్చుకుంటూ,ఈ సిరీస్ చిరకాలం గుర్తుండి పోతుందని అభిప్రాయపడ్డా రు.పట్టుదల, నాటకీయత.ఈ సిరీస్ చిరకాలం గుర్తుంటుంది సిరీస్లో కనిపించిన నాటకీయ పరిణామాలు,ఆటగాళ్ల పట్టుదల గురించి నాదెళ్ల ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సిరీస్ ఒక టెస్ట్ క్రికెట్ స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.హ్యాట్సాఫ్టుబోత్టీమ్స్ అం టూ రెండు జట్లను సమానంగా ప్రశంసించారు. సత్యనాదెళ్ల చేసిన ఈ భావోద్వేగపోస్టుపై క్రికెట్ అభిమానుల నుండి విశేషస్పందన వస్తోంది.టెక్ ప్రపంచంలో మీ అంతపెద్ద వ్యక్తి కూడా క్రికెట్కి ఈ స్థాయిలో స్పందించడమే మాకుగర్వకారణం" అంటూ పలువురు కామెంట్లు చేస్తున్నారు.

## మహావతార్ నరసింహా.. ఓటీటీ రిలీజ్పై క్లారిటీ ఇచ్చిన మేకర్స్




**టాలీవుడ్,ఆగస్టు5:**కన్నడలోని ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మించిన యానిమేటెడ్ చిత్రం మహావతార్ నరసింహ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది.ఇప్పటికే ఈ సినిమా రూ.100 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది.కన్నడలోనే కాకుండా తెలుగులో కూడా అద్భుతమైన వసూళ్లను రాబట్టింది.ఈ సినిమా జూలై 25న విడుదలయింది.ఓటీటీలో విడుదల పై క్లారిటీ ఇచ్చిన నిర్మాతలు ఈ సినిమా త్వరలో ఓటీటీలోకి రాబోతుందంటూ ఇటీవల కొన్ని వార్తలు వచ్చాయి.అయితే,ఈవార్తలను చిత్రనిర్మాణ సంస్థక్లీమ్ ప్రొడక్షన్స్ ఖండించింది.ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇప్పటివరకు ఏ ఓటీటీ ప్లాట్ఫామ్ తోనూ ఒప్పందం చేసుకోలేదని ఆ సంస్థ స్పష్టం చేసింది.సినిమా థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవు తోందని తెలిపింది.తప్పుడువార్తల ను నమ్మకుండా,కేవలం తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా వచ్చే అప్డేట్లను మాత్రమే అనుసరించాలని ప్రేక్షకులను కోరింది. సనశ్రీలీల హీరోయిన్గా నటిస్తోంది.

వార్త
న్యూస్ యాప్
డాన్లోడ్ చేసుకోండి




DOWNLOAD